# బాలాపూర్ వినాయకుని దర్శించుకున్న... డిజిపి జితేందర్.

- ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు. హైదరాబాద్ కమిషనర్ సివి ఆనంద్..
- బాలాపూర్ వినాయక భక్త మండలి తరఫున... డిజిపి కి మరియు సీపీల కు ఘనంగా సన్మానం....



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ శేఖర్: – తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నందున రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ బాలాపూర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్, అనుదీప్ ఐఏఎస్, ఆమ్రపాలి ఐఏఎస్, హైదరాబాద్ అదనపు కమిషనర్లు, డీసీఎస్పీ స్నేహ మెహ్రా సౌత్ జోన్ కాంతిలాల్ పాటిల్ సౌత్ ఈస్ట్ జోన్, మరియు సునీతారెడ్డి మహేశ్వరం మండలం బాలాపూర్ గణేష్ ను ప్రత్యేకంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం కోసం బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట మీదుగా ట్యాంక్ బండ్ వైపు వెళ్లే రహదారి మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనం ప్రణాళిక ప్రకారం ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు, భక్తులు కూడా సహకరించాలన్నారు. బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి వెళ్లే దారిలో రోడ్లకు తగిన మరమ్మతులు చేస్తున్నామని, గణేష్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగలలో ఒకటైన గణేష్ ఉత్సవాలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐపీఎస్ అధికారులు, మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, కార్పొరేటర్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా గణేశ్ విగ్రహాల నిమజ్జన క్రతువు

- పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ వెల్లడి

**మన తెలంగాణ/బాలాపూర్:** తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల ఏర్పాటుతో పాటు విగ్రహాల నిమర్జన క్రతువులో ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రణాళికబద్ధంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అవిరళ కృషి సళుపుతుందని రాష్ట్ర డిజిపి జితేందర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో కొలువుదీరిన సుప్రసిద్ధ మహిమాన్విత లడ్డూ గణనాథుడిని రాచకొండ,హైదరాబాద్ పోలీస్ కమీషనర్లు సుధీర్‌బాబు,సివి ఆనంద్,జిహెచ్‌ఎంసి కమీషనర్ ఆమ్రపాలి, ఐఏఎస్ అధికారి అనుదీప్,సౌత్‌జోన్ డిపిసి స్నేహ మెహర, సౌత్‌ఈస్ట్‌జోన్ డిసిపి కాంతిలాల్‌పాటిల్, మహేశ్వరంజోన్ డిసిపి డి సునీతరెడ్డిలతో కలిసి డిజిపి జితేందర్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా బాలాపూర్ నుంచి చంద్రాయణగుట్ట మీదుగా ట్యాంక్‌బండ్‌కు ఇక్కడి గణనాధుడు ఊరేగింపుగా నిమర్జనానికి తరలే రోడ్డు మార్గాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులకు ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు కూడా సహకరించాలని కోరారు.బాలాపూర్ గణనాధుడు నిమర్జనానికి తరలే దారిలోని రోడ్లను సంబంధితశాఖ అధికారులు అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్తుతో పాటు సిసికెమోరాలతో పోలీసులు పటిష్టమైన నాఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేశ్ నవరాత్రుల వేడుకలను ప్రజలు శాంతియుతంగా,ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మేయ ర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాతనర్సింహారెడ్డి, మహేశ్వరం సబ్‌డివిజన్ ఏసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి,బాలాపూర్ ఎస్‌హెచ్‌ఓ టి భూపతి, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ సమితి నాయకులు పాల్గొన్నారు.



# బాలాపూర్ గణనాథుడిని సందర్శించిన డిజిపి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలం పాటల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ, విదేశాల్లో సైతం ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాథుడిని శనివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమీషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, రాచకొండ పోలీస్ కమీషనర్ జి.సుధీర్ బాబు, అడిషనల్ కమీషనర్ (ట్రాఫిక్) పి.విశ్వప్రసాద్ తదితరులతో కూడిన బృందం బాలాపూర్ గ్రామానికి విచ్చేసి అయోధ్య బాలరాముని మందిరం తరహాలో ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గణష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితు లు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడిని సందర్శించిన డిజిపి, కమీషనర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవ సమితి తరపున వారిని శాలువాలతో సన్మానించి బాలాపూర్ గణేష్ మినీ లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డిసిపి సునీతారెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ భూపతి, పలువురు పోలీసు, జిహెచ్ఎంసి అధికారులు, తదితరు లతో పాటు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బాలాపూర్ గణేషునికి పూజలు చేస్తున్న డిజిపి జితేందర్, జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలి, పోలీస్ కమీషనర్లు సివి ఆనంద్, సుధీర్‌బాబు తదితరులు

**శోభాయాత్ర సాగే రహదారులను పరిశీలించిన డిపిజి**

బాలాపూర్ గణేషుని సందర్శించిన అనంతరం డిజిపి జితేందర్ పోలీసు, జిహెచ్ఎంసి అధికారుల బృందంతో కలిసి శోభాయాత్ర జరిగే రహదారులను పరిశీలించారు. సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం రోజు బాలాపూర్ గణనాథుడు తరలి వెళ్ళే ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

# బాలాపూర్ గణేశుడిని దర్శించుకున్న డీజీపీ

వినాయక నిమజ్జనంలో అత్యంత కీలకమైన బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు డీజీపీ జితేందర్ తెలిపారు. ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్‌సాగర్ చుట్టూ భారీగా పోలీసులను మోహరిస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, కలెక్టర్ అనుదీప్, అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్, పలువురు డీసీపీలతో కలిసి డీజీపీ బాలాపూర్ గణపతిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు 19 కిలోమీటర్లు సాగే శోభాయాత్ర రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు.





# బాలాపూర్ నుంచి.. ట్యాంక్‌బండ్ వరకు

## నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన డీజీపీ, సీపీలు

**చాంద్రాయణగుట్ట/పహాడీషరీఫ్:** ఈ నెల 17న జరిగే బాలానగర్ వినాయక నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకొని డీజీపీ డాక్టర్ జితేందర్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం శనివారం ప్రధాన మార్గాన్ని పరిశీలించింది. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సి.వి.ఆనంద్, సుధీర్ బాబు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు సీపీలు (శాంతిభద్రతలు) విక్రం సింగ్, పి.విశ్వప్రసాద్ (ట్రాఫిక్)లు ఇతర శాఖల అధికారులు ఆయన వెంట ఉన్నారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడికి పూజలు చేశారు. అనంతరం నిమజ్జనం రూట్‌లోని రాయల్ కాలనీ, గుర్రం చెరువు కట్ట, బార్కాస్, కేశవగిరి, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, ఇంజన్‌బౌలి, శంషీర్‌గంజ్, అలియాబాద్, సయ్యద్ అలీ చబుత్రా, లాల్‌దర్వాజా మోడ్, శాలిబండ, చార్మినార్, గుల్జార్‌హౌజ్, మదీనా, అఫ్జల్‌గంజ్, మొజంజాహీ మార్కెట్, తెలుగు తల్లి జంక్షన్ మీదుగా ట్యాంక్‌బండ్ వరకు 19 కిలోమీటర్ల రూట్‌ను పరిశీలించారు. అధికారులతో మహేశ్వరం, సౌత్, సౌత్ ఈస్ట్ డీసీపీలు సునీతా రెడ్డి, స్నేహ మెహ్రా, కాంతిలాల్ సుభాష్ పాటిల్, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత్త ఉన్నారు. 25 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నగర కొత్వాల్ సీపీ ఆనంద్ పేర్కొన్నారు.